
ప్రజాశక్తి
సోమవారం 17 జూన్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





మంత్రి 'ఆనం'తో కలెక్టర్, ఎస్పి మర్యాదపూర్వక భేటీ

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి తొలిసారిగా నగరానికి వచ్చిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలెక్టర్ ఎం. హరినారాయణన్, ఎస్పి కె.ఆరిఫ్ హఫీజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం సంతపేట ప్రాంతంలోని మంత్రి నివాసానికి జిల్లా అధికారులు చేరుకున్నారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆనం రామ నారాయణరెడ్డికి పూలబొకేలు అందజేశారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన ప్రప్రథమంగా నగరానికి చేరుకోవడంతో పలువురు ప్రముఖులు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.


మంత్రి ఆనంను కలిసిన కలెక్టర్, ఎస్పి

రాజ్యాంగ విలువలను కాపాడుకోవాలి

శేషారెడ్డి స్మారక సదస్సులో విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి టి రజని


శేషారెడ్డి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి టి రజని, నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

పౌరుల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలకు సంబంధించిన రాజ్యాంగ పీఠికలో రాసుకున్న హక్కులను, విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని విశ్రాంత ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయ మూర్తి రజని పేర్కొన్నారు. ప్రజా వైద్యులు, దివంగత డాక్టర్ జెట్టి శేషారెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఆదివారం డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో రాజ్యాంగ విలువలు- సవాళ్ళ, ఆరోగ్య హక్కు చట్టం - 2024 అనే అంశాలపై 16వ స్మారక సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం, డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల, యుటిఎఫ్, జన విజ్ఞాన వేదిక, మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్, ప్రజారోగ్య వేదిక , యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదస్సుకు హాజరైన విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రజని మాట్లాడుతూ రాజ్యాంగం ఎంత మంచిదైనప్పటికీ వాటిని అమలుపరిచేవారు మంచివారైతే మంచి గాను, లేదంటే భిన్నంగానూ ఫలితాలు వసా _త్యన్నా రు. సుప్రీంకోర్టు రాజ్యాంగంలో ఉన్న హక్కులను విస్తతపరి చిందన్నారు. అందరికీ కూడు, గుడ్డ, ఆరోగ్యం, విద్య, మంచి పరిసరాలు అందించాల్సి అవసరం ఎంతైనా ఉందన్నారు. జైల్లోని వ్యక్తికి కూడా ప్రాథమిక హక్కులు ఉంటాయన్నారు. వాటిని కాపాడాల్సిన అవసరముందన్నారు. స్వేచ్ఛ అనేది అవతలి వారికి అవమానకరంగా మారకూడదన్నారు. డెత్ పెనాల్టీ, స్త్రీలపై వేధింపులు తదితర వాటిలో అనేక అంశాలు ఇమిడి ఉన్నాయన్నారు. అందువల్ల శిక్షల విషయంలో జడ్జిలకు స్వేచ్ఛనియాల న్నారు. లేదంటే నిబంధనల మేరకు ఏ కొద్దిమందికో రెండేళ్ళ శిక్ష పడుతుందన్నారు. "అన్ని మతాలను గౌరవించే లౌకిక రాజ్యాంగం మనది" అన్నారు. రాజ్యాంగ మౌలిక స్వరూపం మార్చకూడదన్నారు. సమాజంలోని అజ్ఞానం, నిరక్షరాస్యత ఎంత ఉంటే రాజకీయ నాయకుల భవితవ్యం అంత బాగా ఉంటుందన్నారు. అందువల్ల ప్రజలు చదువుకోవాలని, మంచి రాజకీయ నాయకులను ఎన్నుకోవాలన్నారు.


సదస్సుకు హాజరైన జనం

అనంతరం ఆరోగ్యం అందరి హక్కు - అంశంపై ప్రసంగ ఆరోగ్య ఉద్యమ సమన్వయ కర్త డాక్టర్ సుందర రామన్ మాట్లాడుతూ ఆరోగ్యం అన్నది ప్రతి పౌరుని ప్రాథమిక హక్కన్నారు. ఆరోగ్యహక్కు చట్టం - ఆంధ్రప్రదేశ్ 2024 అనే అంశంపై ఆయన మాట్లా _డుతూ ఆరోగ్యమన్నది, పూర్తిగా రాష్ట్ర పరిధిలోనే ఉండాలన్నారు. ఆరోగ్యాన్ని ఆదేశిక సూత్రాల నుంచి ప్రాథమిక హక్కులలోకి మార్చాలన్నారు. 1978లో రష్యాలోని అల్మాఅట డిక్లరేషన్ ప్రకారం 2000 సంవత్సరాల నాటికి ప్రతి ఒక్కరికి ఆరోగ్యం అందాలన్నారు. ఆ డిక్లరేషన్ లో భారతదేశం కూడా సంతకం చేసిందన్నారు. అయినా ఇంకా పేదలకు, మధ్యతరగతి వారికి ఆరోగ్యం అందని ద్రాక్షగా, వైద్యం అత్యంత ఖరీదైనదిగా మారిందన్నారు. ఈ పరిస్థితి మారాల్సి ఉందన్నారు. ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ లలో వైద్యం పరిమితం గానే ఉందన్నారు. ఆరోగ్యం ఇన్సూరెన్స్ వైపు వెళ్లడం మంచిది కాదన్నారు. పెట్టుబడి వ్యవస్థకు పుట్టినిల్లైన ఇంగ్లాండ్ లాంటి దేశం లో 90శాతం వైద్యం ప్రభుత్వరంగం లో ఉందన్నారు. భారత దేశం లో ఇందుకు విరుద్ధం గా ఉందన్నారు. బడ్జెట్లో ఆరోగ్య రంగానికి ఐదు శాతం అయినా నిధులు పెంచాలన్నారు. మంచి పరిసరాలు, మంచి ఇల్లు, మంచినీరు, పౌష్టికాహారం అందించేందుకు కృషి చేయాలన్నారు. ప్రాథమిక ఆసుపత్రులను బలోపేతం చేయాలన్నారు. ద్వితీయ, తతీయ స్థాయి ఆసుపత్రులను ఆధునీకరించాలన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్, ఎంఎల్‌సి కె. ఎస్. లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రజారోగ్య సంరక్షణలో డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల సూపరింటెండెంట్ గా దివంగత డాక్టర్ జెట్టి శేషారెడ్డి చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. నెల్లూరులోని రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న రక్త నిధి కేంద్రాన్ని, క్యాన్సర్ ఆస్పత్రి ఏర్పాటును, సారా వ్యతిరేక, అక్షరాస్యత లాంటి ఉద్యమాలలో కీలక పాత్ర పోషించిన ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల న్నారు. ఈ సదస్సుకు డాక్టర్ రామచంద్రారెడ్డి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేశ్వరరావు అధ్యక్షత వహించిన ఈ సభలో ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎం వి రమణయ్య, జేయస్ ట్రస్ట్ చైర్మన్ చంద్రా రాజగోపాల్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గేయానంద్, జిల్లా అధ్యక్షులు ఉదయ భాస్కర్, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం, డాక్టర్ సూరా రవీంద్ర, ఐలు నాయకులు అంకయ్య, మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ నాయకులు పి. మధు, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సతీష్ వివిధ ప్రజా సఘాల నాయకులు పాల్గొన్నారు.

'ఆనం' నూతన సాంప్రదాయం

ఎంఎల్‌ఎల ఇంటికి మంత్రి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

దేవాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఆదివారం తొలిసారి జిల్లాకు వచ్చిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నూతన సాంప్రదాయానికి తెరతీశారు. సాధారణంగా ఎవరైనా పదవి స్వీకరించి వస్తే ఆయనను కలుస్తారు. అందుకు భిన్నంగా ఆయన జిల్లాలోని ఎంపి, ఎంఎల్‌ఎల ఇళ్లకు, ఆఫీసులకు వెళ్లి కలిశారు. తొలుత మాగుంట లేవుట్‌లోని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆయన సతీమణి కోవూరు ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఇంటికి వెళ్లారు. వారికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో టిడిపి గెలుపు తమ శాఖ తరుపున చేయాల్సిన పనులకు సంబధించి వారితో కొద్ది సేపు ముచ్చటించారు. ఆనంతరం మంత్రిని వేమిరెడ్డి దంపతులు సన్మానించారు. అక్కడ నుంచి అల్లీపురంలోని సర్వేపల్లి ఎంఎల్‌ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు.


సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని కలిసిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

అక్కడ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆయన కుమారుడు సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్వాగతం పలికారు. ఆయన విజయం పట్ల అభినందనలు తెలిపారు. సర్వేపల్లిలో విజయం, పార్టీ అభ్యర్థుల ఘన విజయం తదితర విషయాలపై చర్చించారు. దేవాదాయశాఖకు సంబంధించి నియోజకవర్గంలో ఉన్న సమ్యలు, చేయాల్సిన పనులు ఇద్దరు నేతలు కొద్ది సేపు చర్చించుకున్నారు. అనంతనం కెవిఆర్ పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కార్యాల యానికి చేరుకున్నారు. ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆయన సోదరులు కోటంరెడ్డి గిరధర్‌రెడ్డి మంత్రికి స్వాగతం పలికారు. గతంలో ఇద్దరి నేతల మధ్యకొద్దిపాటి విబేదాలుండేవి. తన నియోజకవర్గంలో ఆనం జోక్యం చేసుకుంటున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఒక కేసులో ఆనం అనుచరులను నాలుగో నగర పోలీసు స్టేషన్‌లో పెట్టడం, అక్కడకు ఆనం రామ నారాయణరెడ్డి వెళ్లడం తెలిసిందే. ఇద్దరు నేతలు విభేదాలు పక్కన పెట్టి మాట్లాడుకున్నారు. అక్కడ నుంచి సంతపేటలోని తన నివాసానికి చేరుకున్నారు. వెంకటగిరి ఎంఎల్‌ఎ కురుగుండ్ల రామకృష్ణ మంత్రిని కలిశారు. కలెక్టర్ హరి నారాయణన్, ఎస్‌పి ఆరీఫ్ ఆనం రామ నారాయణరెడ్డిని కలిసి పలువిషయాలు మాట్లాడారు. మంత్రి పి. నారాయణ విజయ వాడలో బాధ్యతలు తీసుకోవడంతో సోమవారం కలుస్తానని ఆయన తెలిపారు. ఎంఎల్‌ఎలు, అధికారులతో కలిసి సమన్వయంగా పనిచేస్తానని ఆయన మీడియాతో తెలిపారు.

వేమిరెడ్డి దంపతులతో

రూరల్ ఎంఎల్‌ఎ 'కోటంరెడ్డి' భేటి


వేమిరెడ్డి దంపతులతో భేటి అయిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు : నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కోవూరు ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి లను రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. మాగుంట లే అవుట్ ప్రాంతంలోని వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతుల నివాసానికి చేరుకున్న రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పార్లమెంట్ స్థానానికి, కోవూరు నియోజకవర్గానికి ఎంఎల్‌ఎగా భారీ మెజార్టీతో విజయం సాధించిన వేమిరెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని పలు అంశాలపై పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో మాట్లాడారు.

ఎంఎల్‌ఎలకు అభినందనలు

ప్రజాశక్తి-నెల్లూరు : ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఎంఎల్‌ఎలను బిటిఎ జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఆదివారం రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, సర్వేపల్లి ఎంఎల్‌ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలను వారి వారి క్యాంపు కార్యాలయాల్లో కలిసి పూలబొకేలు అందజేశారు. శాలువాలు కప్పి అభినందించారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఆయన స్వగృహంలో కలిసిన బిటిఎ జిల్లా నాయకులు అభినందలను తెలియజేశారు. బి టి ఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్,అసోసియేట్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ ,ఆర్థిక కార్యదర్శి ఆదినారాయణ ,అదనపు ప్రధాన కార్యదర్శి మాల్యాద్రి, ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్ ,రఘురాం కొమ్మల కిష్టయ్య ఉన్నారు.

మసీదు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక 29వ డివిజన్ గాంధీనగర్ ,వీఎంఆర్ నగర్‌లో నూతనంగా నిర్మించున్న మసీదు పనులకు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఆదివారం శంకుస్థాపన చేశారు. రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ డివిజన్‌లో ముస్లిం, మైనార్టీ సోదరులు తన పట్ల చూపిన అభిమానం మరువలేనిదన్నారు. ముస్లిం మైనార్టీ నేతలు జిలాని, అస్లాం మౌలాలి, కమిటీ నేతలు హమీద్ మోహిద్దీన్, మహమ్మద్, ముజీర్ పాల్గొన్నారు

హామీలను అమలు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు : కేంద్ర, రాష్ట్రాలల్లో నూతనంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ప్రజలకు చేసిన వాగ్దానాలను అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు పేర్కొన్నారు. ఆదివారం ముత్తుకూరులోని శ్రామిక భవన్‌లో మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నూతన ప్రభుత్వాలు ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొట్టకుండా పాలన సాగించాలని సూచించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించేందుకు సిఎం చంద్రబాబు నాయుడు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ముత్తుకూరు మండలంలోని ఎపి జెన్కో కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాల న్నారు. నేలటూరు పైనాపురం గ్రామాలను తరలించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మత్స్య కారే తర ప్యాకేజీ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. సిపిఎం నాయకులు గోగుల శ్రీనివాసులు, గడ్డం అంకయ్య నక్క రాధయ్య కె నాగరాజు , సుధాకర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎం మోహన్‌రావు

ఇసుక ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి-గుడ్లూరు : మండలంలోని గుండ్ల పాలెం దగ్గర ఉన్న మన్నేరులో రెండు ఇసుక ట్రాక్టర్లు లోడు చేసుకొని తరలిస్తూ ఉండగా మైనింగ్ అధికారులు దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకుని గుడ్లూరు పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా తరలిస్తున్నట్లు గ్రామస్తులు కొందరు సమాచారం పంపడంతో మైనింగ్ అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు. రెండు ఇసుక ట్రాక్టర్ల యజమానులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

'వేమిరెడ్డి' దంపతులకు 'ఇంటూరి' శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు : నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులను నెల్లూరులోని వారి స్వగహంలో కందుకూరు ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. వారికి బోకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. కందు కూరు నియోజకవర్గం గురించి వారు చర్చించారు. నాయకులు వడ్లమూడి సురేష్, గుర్రం మాల్యాద్రి పాల్గొన్నారు.


వేమిరెడ్డి దంపతులను సత్కరిస్తున్న ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు

థాయ్‌ల్యాండ్‌లో ' ఇంటూరి' అభిమానుల కేరింతలు

థాయ్ లాండ్ లో ఉంటున్న కందుకూరు ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు అభిమానులు తమనేతపై సరికొత్తగా అభిమానాన్ని చాటుకున్నారు. ఎంఎల్‌ఎగా రికార్డు మెజారిటీతో నాగేశ్వరరావు గెలిచి నందుకు హర్షం వ్యక్తం చేస్తూ హైదరాబాద్‌కు చెందిన కొనూరి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఒక పబ్ లో ఇంటూరి నాగేశ్వరరావు జ్ఞా పకాలను స్క్రీన్ లపై ప్రదర్శించేలా ఏర్పాటు చేశారు .అక్కడున్న అన్ని స్క్రీన్ లపై సిఎం చంద్రబాబునాయుడు, ఇంటూరి నాగేశ్వరరావు కనిపించడంతో అక్కడున్న తెలుగు వాళ్లంతా డాన్సులు, ఈలలు వేస్తూ హడావుడి చేశారు. జై ఇంటూరి నాగేశ్వరరావు అంటూ పెద్దగా నినాదాలు చేస్తూ ఈవెంట్ ను సెలబ్రేట్ చేసుకున్నారు.

'ఇంటూరి'కి శుభాకాంక్షలు

ఇటీవల జరిగిన ఎన్నికల్లో కందుకూరు శాసనసభ్యులుగా ఎన్నికైన ఇంటూరి నాగేశ్వం రావును ఆదివారం బహుజన టీచర్స్ అసోసియేషన్ (బిటిఎ) కందుకూరు డివిజన్ కమిటీ తరపున కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కల్లగుంట మోహనరావు మాట్లాడారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్టా రమేష్, రాష్ట్ర అదనపు కార్యదర్శి సంఘా మహేంద్ర మాట్లాడారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కందుకూరు మండల శాఖ అధ్యక్షులు రమణయ్య ,ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, వలేటివారిపాలెం ప్రధాన కార్యదర్శి దేపూరి శివన్నారాయణ, శ్రీనివాసులు, గుడ్లూరు మండల గౌరవ అధ్యక్షులు కొప్పోలు మురళి తో పాటు కొచ్చర్ల వెంకటేశ్వర్లు ,కసుకుర్తి అంజయ ఉన్నారు.

లింగసముద్రం మండలం, విఆర్.కోటకు చెందిన టిడిపి నాయకుడు పాటిబండ్ల మాల్యాద్రి నాయుడు ఆహ్వానం మేరకు పిసిపల్లి మండలం పాలేటిగంగమ్మ ఆలయం వద్ద మొక్కు తీర్చుకునే కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. నిర్వాహకుల ఆధ్వర్యంలో ఎంఎల్‌ఎ నాగేశ్వరరావుకు స్వాగతం పలికి సత్కరించారు. కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు ఉన్నారు.

జిఓ నెంబర్ 117ను రద్దు చేయాలి

యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రభుత్వ విద్యావ్యవస్థను అస్తవ్యస్తం చేస్తున్న జిఒ 117ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని యుటిఎఫ్ కౌన్సిల్ సమావేశం డిమాండ్ చేసింది. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కె.ఎస్.ఎస్ ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని పద్మావతీ కళ్యాణ మండపంలో యుటిఎఫ్ మధ్యంతర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశం ప్రారంభానికి ముందుగా రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన టిడిపి ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ విద్యా రంగంలో సంస్కరణల పేరుతో గత ప్రభుత్వం అమలు చేసిన జిఒ 117తో ప్రభుత్వ విద్యా రంగంలో ఇబ్బందులు వచ్చాయన్నారు. పాఠశ ాలలను విలీనం చేస్తూ నిర్ణయం తీసుకోవడం కారణంగా ప్రాథమిక పాఠశాల వ్యవస్థ బలహీనపడిందన్నారు. ఉపాధ్యాయలకు ఉద్యోగోన్నతులు కల్పించాల్సి వస్తుందన్న కారణంతో ప్రాథమిక పాఠశాలలోని ఎస్‌జిటి పోస్టులను ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. 14 వేల ప్రాథమిక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా దర్శనమిస్తున్నా యన్నారు. ఇంగ్లీషు మీడియం మాత్రమే పాఠశాలల్లో అమలు చేయడం వల్ల అనేక మంది విద్యార్థులు పాఠశాలలను విడిచి పోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ పాలసీని ప్రభుత్వం మొండిగా అమలు చేయడం ద్వారా పాఠశాలల పరిస్థితి మరింత దారుణంగా మారిపోయిం దన్నారు. ఈ తీర్మానాన్ని యుటిఎఫ్ గౌం౸వాధ్యక్షులు కె.శ్రీనివాసరావు ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ప్రాథమిక పాఠశాలల్లో తెలుగు మీడి యంలో విద్యాబోధన అమలు చేయాలని,ఉన్నత పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీషు మీడియంలో తరగతులు బోధన అమలు చేయాలన్నారు. బోధనేతర పనుల నుంచి ఉపాధ్యాయులకు విముక్తి కలిగించాలన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ ఖాతాలను ప్రారంభిం చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగోన్నతులు కల్పించాలని, గిరిజన ఉపాధ్యా యుల, విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 12వ పిఆర్‌సిని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తొలుత ఎస్‌టిఎఫ్‌ఐ జెండాను, ఆ సంఘం కార్యదర్శి ఎన్ అరుణ కుమారి, యుటిఎఫ్ జెండాను యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఎన్.వెంకటేశ్వర్లు ఆవిష్కరిం చారు. యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె .శ్రీనివాసరావు, సహాధ్యక్షులు కె.సురేష్‌కుమార్, ఏఎన్ కుసుమకుమారి, కోశాధికారి బి.గోపిమూర్తి, రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా, నాయకులు ఎన్.నవకోటేశ్వరరావు, ఎస్. మురళీమోహన్‌రావు, ఎస్.కిషోర్‌కుమార్, ఆర్ మోహనరావు, బి.సుభాషిణి, ఎస్‌పి మనో హరకుమార్, ఎం.హనుమంతరావు, ఎన్ .కుమార్‌రాజా, జిల్లా అధ్యక్షులు వి.వి.శేషులు, జిల్లా ప్రధాన కార్యదర్శి చలపతి శర్మ ఉన్నారు.

విద్యా రంగంపై సమగ్ర చర్చ జరగాలి : విటపు

ప్రజాశక్తి -నెల్లూరు : నేటి సమాజంలో పిల్లల వైపు నుంచి విద్యపై సమగ్ర చర్చ జరపాలని, పాఠశాలల నుంచి బయటకు వచ్చే పిల్లలకు ఏమి కావాలో స్పష్టత ఇచ్చే ప్రత్యామ్నాయ విద్యా విధానం రాష్ట్రానికి ఎంతో అవసరమని మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ సమావేశాన్ని పురస్కరించుకుని ఆదివారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో విద్యా సదస్సు నిర్వహిం చారు. ఈ సదస్సుకు యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం, శాసన మండలి ఫ్లోర్‌లీడర్ లక్ష్మణరా వులు పాల్గొన్నారు. మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దక్షణ భారత దేశంలో ప్రయివేట్ పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ అన్నారు. 50 శాతం కంటే తక్కువ మంది ప్రభుత్వ పాఠశాలలకు వెళ్తుండటం దారుణమన్నారు కేరళలో మెరుగైన విద్యా విధానం దేశానికే ఆదర్శంగా ఉందన్నారు. ఢిల్లీ హిమాచల్ ప్రదేశ్ విద్యా విదానాలను స్టడీ చేయాల్సిన అవసరముందన్నారు. ప్రాథమిక పాఠశాల అంటే 1 నుంచి 5 తరగతలుండాలన్నారు. పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ లక్ష్యాలైన ఫెడరలిజం, సెక్యూలరిజం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, జాతీయ సమగ్రత కాపాడుకొనే విధంగా విద్యా విధానం ఉండాలన్నారు. జాతీయ విద్యా విధానం 2020ని వ్యతిరేకించాలని, దీనికి వ్యతిరేకంగా విశాల ఉద్యమాన్ని నిర్మించాలని పిలుపు నిచ్చారు. ఈ సదస్సులో 1 నుంచి 5 వరకు ప్రాథమిక పాఠశాలలు ఉండాలి, వీటిలో మాతృభాషలో బోధన ఉండాలి, మిగిలిన పాఠశాలలో సమాంతర మీడియంలో కొనసాగించాలి. పంచాయతీకి ఒక ప్రాథమిక పాఠశాల అన్ని హంగులతో ఏర్పాటు చేయాలని అన్న తీర్మానాలు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి, రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్‌కుమార్, ఏఎన్ కుసుమకుమారి, కోశాధికారి బి.గోపిమూర్తి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు, పూర్వపు రాష్ట్ర కార్యదర్శి పరందామయ్య, సిహెచ్ శ్రీహరి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.వి.శేషులు, జి.వి.చలపతి శర్మ, రాష్ట్ర కార్యదర్శులు , వివిద జిల్లాల ప్రధాన కార్యదర్శులు ఉన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం

వికలాంగుల మధ్య పుట్టిన రోజు వేడుకలు

పజాశక్తి-కందుకూరు : న్యాయవాది, పాలపిట్ట దీర్ఘ కావ్య రచయిత ముప్పవరపు కిషోర్ సునీత దంపతుల ఏకైక కుమారుడు ముప్పవరపు ప్రిన్స్ విహాన్ బాబు తన పుట్టినరోజు వేడుకలను ఆదివారం స్థానిక స్వర్ణ స్వయంకషి మానసిక దివ్యాంగుల పాఠశాలలోని దివ్యాంగుల విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. దివ్యాంగ విద్యార్థులం దరూ ముక్తకంఠంతో పుట్టినరోజు శుభాకాంక్షలు ప్రిన్స్ విహాన్ కు తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు దీవెనలు అందించారు. ఉపాసకులు గాండ్ల హరిప్రసాద్ మాట్లాడారు. విద్యార్థులతో పాటు నిర్వాహకులు బ్రహ్మ రెడ్డి, చనమాల కోటేశ్వరరావు, సూర పోగు అఖిల్, షేక్ బాబుల్, షేక్ రియాజ్ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్రానికి మంచి రోజులొచ్చాయి..

జనసేన జాతీయ నేత అజయ్‌కుమార్ - నగరంలో భారీ ర్యాలీ


ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

టిడిపి, జనసేన, బిజెపి కూటమి విజయంతో రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని జనసేన జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం ఘన విజయాన్ని స్వాగతిస్తూ నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక కస్తూరిదేవి గార్డెన్ నుంచి ఆర్‌టిసి, మద్రాసు బస్టాండ్, గాంధీబొమ్మ, సుందరయ్యబొమ్మ మీదుగా బోసుబొమ్మ వరకు భారీ స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఆమని గార్గెన్ వద్ద ఆపార్టీ నేత నూనె మల్లికార్జునయాదవ్ ఆధ్వర్యంలో అజయ్‌కుమార్‌కు గజమాలతో సత్కరించారు. అనంతరం అజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రం ఐదేళ్లలో అంకారంలోకి వెళ్లిందన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చొరవతో కూటమి ఏర్పాటు జరిగిందని, ఎవ్వరూ ఊహించి విజయం సొంతం చేసుకున్నారన్నారు. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ విజయం చారిత్రత్మకమైయిందన్నారు. 21 ఎంఎల్‌ఎలు, 2 పార్లమెంట్ స్థానాలు గెలిచి దేశంలోని చరిత్ర సృష్టించారని తెలిపారు. కూటమి తరుపున గెలిచిన ఎంఎల్‌ఎలు ప్రజాసమస్యలపై పనిచేస్తారని తెలిపారు. నెల్లూరు జిల్లాలోనూ టిడిపి, జనసేన, బిజెపి కలిసి పనిచేస్తుం దన్నారు.రాష్ట్రంలోనూ, జిల్లాలోని సమస్య పరిష్కారం కోసం తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉమ్మడిగా పనిచే స్తారన్నారు. ప్రజలు రాష్ట్ర వ్యాపితంగా మంచి ప్రభుత్వాన్ని మంచి నాయక త్వాన్ని కోరుతున్నారని, దానిని వమ్ముకుండా కూటమి మంత్రులు పనిచేస్తారని తెలిపారు. నెల్లూరరు జిల్లాలో జనసేన పార్టీ అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నేత నూనె మల్లికార్జున యాదవ్, డికె అది చైతన్య , జి. కిషోర్, నూనె రిషికేష్ యాదవ్ పాల్గొన్నారు.


జనసేన ర్యాలీలో అజయ్‌కుమార్ తదితరులు

భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

ప్రజాశక్తి-గుడ్లూరు : భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్లాడి రాజగోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశం జరిగింది. సిఐటియు మండల కార్యదర్శి కొట్టే వెంకయ్య అధ్యక్షత వహించారు. అల్లాడి రాజగోపాల్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ కేసులు పరిష్కారం చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో వర్కర్స్ యూనియన్ నెల్లూరు జిల్లా కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులందరూ ఐక్యంగా నిలబడి పోరాడి తమ హక్కుల ను సాధిం చుకో వాలని కార్మికుల కు పిలుపు నిచ్చారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు.



నూతన కమిటీ ఎన్నిక

గుడ్లూరు మండల భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని 18 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కొట్టే వెంకయ్య, అధ్యక్షులుగా కందుల బ్రహ్మయ్య, ఉపాధ్యక్షులుగా గుండెమడుగుల పోతురాజు, చలంచర్ల రంగయ్య కార్యదర్శిగా చిట్యాల హన ుమంతరావు సహాయ కార్యదర్శిగా మద్దులూరి నాగరాజు కోశాధికారిగా రేణు మాల వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులుగా గుండె మడుగుల శ్రీను, కొండయ్య నందిపాటి వెంకయ్య, కొండ బత్తిని మాల్యాద్రి, కందుల బుల్లియ, చలంచర్ల మల్లికార్జున రావు, ఏలూరు మాల్యాద్రి, భాస్కరు, కంచర్ల నాగేశ్వరరావు, మాలకొండయ్య, చలంచర్ల నాగేశ్వరరావు కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఆటో వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి తడకలూరి ఓంకార్, ఏ సుబ్బయ్య, సిపిఎం కార్యదర్శి జి స్టాలిన్ పాల్గొన్నారు.

చంద్రబాబు, మంద కృష్ణమాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం



ప్రజాశక్తి-కావలి

వి.హెచ్‌పిఎస్, ఎంఆర్‌పిఎస్ నాయకుల ఆధ్వర్యంలో ట్రంక్ రోడ్డులోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంద కృష్ణమాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం వికలాంగులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎం.ఆర్.పి.ఎస్. పట్టణ నాయకులు కిరణ్ కుమార్ మాట్లాడుతూ వివిధ ప్రతిభావంతులైన వికలాంగులందరికీ రూ.6వేల పెన్షన్ ఇవ్వాలని కృష్ణమాదిగ మార్చి 9వ తేదీన గుంటూరు నగరంలోని నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న గ్రౌండ్‌లో బహిరంగ సభ వేలమంది వికలాంగులతో జరిపి, వారికి రూ.6వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిమాండ్‌కి అనుగుణంగానే వికలాంగులకు నారా చంద్రబాబు రూ.6వేల పెన్షన్ పెంచడం వారికి ఎంతో ఆనందాన్ని సంతోషాన్ని కలిగిస్తుందని వికలాంగ హక్కుల పోరాట సమితి నాయకులు నాగమణి ఆనందోత్సాహాలతో తెలియజేశారు. మంద కృష్ణమాదిగ వికలాంగుల అన్న వారికి ఎప్పుడు తన అన్నదమ్ముల్ని సమగ్రాన్ని.. వారి పెన్షన్ల పెంపే క్రమంలో కీలక పోరాటం చేస్తూ, తమకు దేవుడిలాగా మంద కృష్ణమాదిగ అనునిత్యం తమ గురించి ఆలోచిస్తూ ఉంటారన్నారు. నిజంగా ఇలాంటి నాయకుడు దొరకడం తమ అదృష్టమన్నారు. అలాగే వారి చిరకాల వాంఛ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కూడా త్వరలో కావాలని, అందుకు అనుగుణంగా కృష్ణమాదిగ రాష్ట్రవ్యాప్తంగా టిడిపిని గెలిపించడంలో తన సైన్యాన్ని ముందు నుండి ప్రతిఒక్క అక్కర్లే టిడిపిని వెనక ఎంఆర్‌పిఎస్ నాయకుల కృషి ఉందని వారు కొనియాడారు. కార్యక్రమంలో వికలాంగుల నాయకురాలు సురేష్, వారి సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఎంఆర్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి చెవూరు కిరణ్ కుమార్, రాష్ట్ర ఎంఎల్‌ఎఫ్ నాయకులు గౌడిపేరు కొండయ్య, మహిళా నాయకురాలు జానకి, లక్ష్మి శివయ్య పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్‌లో రక్తదానం



ప్రజాశక్తి-కావలి : స్వచ్ఛంద రక్తదాత అయిన తమ కుమారుడు సాయిసాకేత్ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం కుటుంబ సభ్యులు, మిత్రులతో కలిసి రక్తదానం చేస్తున్నట్లు ఇంటూరి నాగేశ్వరావు తెలిపారు. సాయిసాకేత్ 4వ వర్ధంతి సందర్భంగా ఆదివారం రెడ్‌క్రాస్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 18మంది రక్తదానం చేశారు. కుటుంబ సభ్యులు లక్ష్మి, అశోక్ కుమార్, విజిత, లోహిత్, నవీన్‌కుమార్, రాకేష్, సాయిలోకేష్, శివప్రసాద్, సుధీర్, తదితరులున్నారు.

రోడ్డుప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి-కోవూరు : సొంత ఊరైన కోవూరుకు వచ్చి తిరిగి ఉద్యోగ విధులకు వెళ్తున్న క్రమంలో ముందు వెళ్తున్న కంటైనర్ ఢీ కొని ఒకరు మృతి చెందిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం కోవూరు జాతీయ రహదారిపై ఎస్‌కెకె కళ్యాణ మండపం సమీపంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ప్రకాశం జిల్లా బలికురవ మండలం అంబడిపూడి గ్రామానికి చెందిన కూరపాటి మురళి మోహన్ (41) చెన్నైలోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్నాడు. సొంతూరులో ఓ శుభకార్యానికి వచ్చి తిరిగి వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న మురళి మోహన్ అక్కడికి అక్కడే మృతి చెందారు. ఈ కారులో మురళి మోహన్‌తో పాటు కుటుంబ సభ్యులు భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. వీరికి స్వల్పగాయాలు కావడంతో కోవూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకొన్న ఎస్ఐ రంగనాథ్ గౌడ్ సంఘటన స్థలానికి వెళ్లి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పర్యావరణాన్ని కాపాడుదాం..



ప్రజాశక్తి-బిట్రగుంట : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదామని బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు స్వర్ణన్ రాజ్ పేర్కొన్నారు. బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫాదర్స్ డే సందర్భంగా ఆదివారం బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ క్రీడా మైదానంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు ఎస్.సత్యనారాయణ ఆచార్యులు ప్రత్యేక ట్రీగార్డ్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సుజన్ రాజ్, గౌరవాధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయని, సకాలంలో వర్షాలు పడాలంటే చెట్లు చాలా అవసరమని, మానవ మనుగడకు చెట్లు, ప్రతిరోజు 40 నిమిషాలు వ్యాయామం చాలా అవసరమన్నారు. కార్యక్రమంలో బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు కుందుర్తి శ్రీనివాసులు, అసోసియేషన్ సభ్యులు, ఎస్.కె.జిలాని, బత్తుల రవిచంద్ర, రాజు, ఎం.శ్రీనివాసులు, శ్యామ్ సుధాకర్, బిట్రగుంట అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నూరుద్దీన్, జర్నలిస్ట్ ప్రభాకర్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, జర్నలిస్టులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

'ఎంఎస్ఆర్'లో క్యాంపస్ ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని ఎంఎస్ఆర్ డిగ్రీ కాలేజీలో జూన్ 18, 19 తేదీలలో బెంగుళూరుకు చెందిన 24/7.ఎ.ఐ.కంపెనీ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజేకుమార్ చౌదరి తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022, 2023, 2024లో డిగ్రీ ఉత్తీర్ణులు అయిన వారు ఈ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో పాల్గొనవచ్చని తెలిపారు. కస్టమర్ సర్వీస్ అడ్వైజర్ జాబ్‌కు వార్షిక వేతనం రూ.2.9లక్షల నుండి 3.5లక్షల వరకు ఉంటుందని, డిజిటల్ చాట్ అసోసియేట్ జాబ్‌కు రూ.2.4లక్షల నుండి రూ.3 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. విద్యార్థులు తమ రెస్యూమ్, అన్ని మార్కుల జాబితాల జెరాక్స్ కాపీలు, ఆధార్‌కార్డు తీసుకొని ఎంఎస్ఆర్ కళాశాలకు హాజరు కావాలన్నారు. 17వ తేదీలోగా రిజిస్టర్ చేయించుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 7893679141, 9000660259, 7995042958 నెంబర్లలో సంప్రదించవచ్చని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎవిఎస్ రాష్ట్ర అధ్యక్షుడిగా అశోక్‌రెడ్డి



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : తాడేపల్లిగూడెంలో జరుగుతున్న ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడిగా మల్లవరపు అశోక్ రెడ్డిని రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలానికి చెందిన అశోక్ రెడ్డి మండలస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు విద్యార్థుల పలు సమస్యల సాధనపై క్రియాశీలకంగా పని చేశారు. ఆదివారం ఎవిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పదవి లభించడంతో పలువురు విద్యార్థులు హర్షం వ్యక్తపరిచారు.

జి.ఓ.117ను రద్దు చేయాలి



ప్రజాశక్తి-కావలి : జి.ఓ. నెంబర్ 117ను రద్దు చేసి విద్యావ్యవస్థను గాడిలో పెట్టాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ నాయకులు ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డిని కోరారు. ఈ మేరకు ఆదివారం ఎంఎల్‌ఎను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసి సత్కరించారు. తరువాత విద్యావ్యవస్థకు సంబంధించిన 117 జిఓను రద్దు చేసి, ప్రాథమిక విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని, సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ ఇవ్వాలని, 12 పిఆర్‌సి త్వరగా అమలు చేయాలని, 11వ పిఆర్‌సి బకాయిలు చెల్లించాలని, అంతేకాకుండా, ఉద్యోగ, ఉపాధ్యాయులకు దీర్ఘకాలికంగా పరిష్కారం కాని అర్థిక, సర్వీసు సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని కోరుతూ బిటిఎ వినతిపత్రం సమర్పించారు. జిల్లా అధ్యక్షులు మణి సుబ్బు, ఎద్దు బ్రహ్మయ్య, ఎం.ఆనందరావు, డి జ్ఞాన శేఖర్, పి శివరామయ్య, ఆర్ కోటేశ్వరరావు, ఎ.కిషోర్, పి.శివకృష్ణ, బి.అశోక్, పద్ధ శ్రీనివాసులు, డి.మనోహర్, టి.మహేంద్ర, సుబ్బారాయుడు, ఎస్.రామయ్య, షేక్.సందాని సాహెబ్, రామకృష్ణ, సూరి తదితరులు పాల్గొన్నారు.

నిందితులపై చర్యలు తీసుకోవాలి



ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలో ఫైనాన్స్ కూల్చిన విధ్వంసకారులపై చట్ట పరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్‌కు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను తాను తన అనుచరులతో విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసి మంత్రిని అభినందనలు తెలియజేశామన్నారు. మంత్రి స్పందించి తప్పకుండా ఫైనాన్స్ కూల్చి వేతకు పాల్పడిన సంఘటనపై విచారణ చేపట్టి, చట్టపరమైన చర్యలు చేపడుతామని హామీనిచ్చినట్లు తెలిపారు. నాయకులు కుందుర్తి సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్/ మర్రిపాడు : ప్రజలపై అల్లాహ్ ఆశీస్సులు మెండుగా ఉండాలని, సోమవారం జరిగే బక్రీద్ పండగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆత్మకూరు మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదివారం ప్రకటన ద్వారా బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవించాలని, అప్పుడే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనవచ్చని త్యాగాలకు ప్రతీక అయిన బక్రీద్‌ను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. తమకు ఉన్న దానిలోనే ఇతరులకు కొంచెం పంచిపెట్టే దాతృత్వ స్ఫూర్తిని బక్రీద్ కలిగిస్తుందన్నారు.

మరో 'అన్న' క్యాంటీన్ ఏర్పాటుకు కృషి

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలో 2వ అన్న క్యాంటీన్ ఏర్పాటుకు కృషి చేస్తానని కావలి ఎం.ఎల్.ఎ. దగ్గుమాటి వెంకట క్రిష్ణారెడ్డి హామీనిచ్చారు. ఆదివారం కావలి టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు శ్రీకారం చుట్టారన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీల అమలుపై తొలి సంతకాలతో చంద్రబాబు పాలన ప్రారంభమైందన్నారు. భావితరాలకు మెరుగైన భవిష్యత్ కోసం పటిష్టమైన విద్యావ్యవస్థలో భాగంగా ఉపాధ్యాయ నియామకాలకు తెలుగుదేశం ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగా ఏకంగా 16,347 ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేసేలా 'మెగా డిఎస్‌సి'ని ప్రకటిస్తూ, మొదటి సంతకం ఆ ఫైల్‌పైనే చేశారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో 2016లో 8,926 పోస్టులు, 2018లో 7,902 పోస్టులు మొత్తం 16,828 డిఎస్‌సి పోస్టులు ప్రకటించగా నేడు ఒకేసారి ఇన్ని పోస్టులు ప్రకటించడంతో నిరుద్యోగుల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. యేటా డిఎస్‌సి, జాబ్ క్యాలెండర్ ఇస్తామని హామీనిచ్చిన జగన్ రెడ్డి ఒక్కపోస్టు, ఒక్క క్యాలెండర్ ఇవ్వకుండా నిరుద్యోగులు, యువతను మోసగించారన్నారు. అప్రజాస్వామికంగా తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తామని ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీ మేరకు రెండో సంతకాన్ని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై పెట్టి రద్దు చేశారన్నారు. పేదల పింఛన్ మొత్తాన్ని రూ.3వేల నుంచి ఒకేసారి రూ.4వేలకు పెంచారన్నారు. 2019లోనే చంద్రబాబు పింఛను రూ.2వేలు చేశారని, దానిని రూ.3 వేలకు పెంచుతామని చెప్పి, అధికారంలోకి వచ్చిన జగన్ విడతల వారీ పాట పాడారన్నారు. చంద్రబాబు ఇప్పుడు ఒకే విడతలో రూ.1000 పెంచడంతో 66లక్షల మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. మేం అధికారంలోకి వస్తే ఏప్రిల్ నుంచే పెరిగిన పింఛను అమలు చేస్తామని, ఈ మొత్తాన్ని కూడా కలిపి జూలైలో రూ.7వేలు ఇస్తామని హామీనిచ్చారన్నారు. జూలైలో ఈ 3నెలల బకాయి రూ.3వేలు, పెరిగిన పింఛను రూ.4వేలు కలిపి మొత్తం రూ.7వేలు అందించేందుకు మూడో సంతకం చేయడంతో వృద్ధుల్లో బోసి నవ్వులు విరబూశాయన్నారు. అలాగే దివ్యాంగుల పింఛను రూ.4వేల నుంచి రూ.6వేలకు పెంచుతున్నారన్నారు. వారికి బకాయిలతో కలిపి జూలైలో రూ.12వేలు అందుతుందన్నారు. రాష్ట్రంలో 310 ఇంజినీరింగ్ కళాశాలలు, 1400 డిగ్రీ కళాశాలలు, 267 పాలిటెక్నిక్‌లు, 516 ఐటిఐలు ఉన్నాయన్నారు. వీటి నుంచి యేటా 4.4 లక్షలమంది విద్యార్థులు బయటకు వస్తున్నా, సరైన నైపుణ్యాలు లేక చాలామంది నిరుద్యోగులుగానే మిగులుతున్నారన్నారు. వీరిలో ఎలాంటి నైపుణ్యాలు ఉన్నాయి.. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఎలాంటి నైపుణ్యాలు అవసరమో నైపుణ్య గణన గుర్తిస్తుందన్నారు. పోటీకి అనుగుణంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేలా యువతకు శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన సిఫార్సులు చేస్తుందన్నారు. నిర్మాణ, ఉత్పత్తి, సేవా రంగాలకు సంబంధించి యువతలో ఏ మేరకు నైపుణ్యాలు ఉన్నాయో గుర్తిస్తారన్నారు. పరిశ్రమల అవసరాలు, యువతకు మధ్య ఉన్న నైపుణ్య అంతరాన్ని గుర్తించి, అందుకు అనుగుణంగా శిక్షణ ఇచ్చే కార్యక్రమానికి సిఎం చంద్రబాబు నాల్గో సంతకం పెట్టి యువతకు మెరుగైన బాట వేశారన్నారు. జగన్ రాగానే మూసేసిన 'అన్న క్యాంటీన్ల'ను పునరుద్ధరిస్తూ చంద్రబాబు ఐదో సంతకం చేశారన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం అన్న క్యాంటీన్ల ద్వారా భోజనం, అల్పాహారాన్ని రూ.5కే అందించిందన్నారు. పేదలు, కూలీలతోపాటు వివిధ పనులపై పట్టణాలకు వచ్చే ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించారన్నారు. టిడిపి ప్రభుత్వానికి బ్రాండ్‌గా నిలిచిన అన్న క్యాంటీన్లను జగన్‌రెడ్డి మూసి వేయించారన్నారు. అన్న క్యాంటీన్లు ప్రారంభించి దశల వారీగా మిగిలిన వాటిని అందుబాటులోకి తేవాలని సిఎం చంద్ర బాబు ఉత్తర్వులు విడుదల చేశారన్నారు. కావలి పట్టణంలోని ఒంగోలు బస్టాండ్ సమీపంలో మరో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందనుందని, ఇచ్చిన ప్రతి హామీ నెరవేరనుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెట్టనుంద న్నారు. కావలి నియోజకవర్గానికి సేవ చేసే భాగ్యం కల్పించిన ప్రతిఒక్కరి రుణం తీర్చుకునేలా కావలిని అభివృద్ధి చేసి చూపుతానని తెలిపారు. జిల్లా నుండి మంత్రులుగా ఎంపికైన మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిలకు అభినందనలు తెలిపారు. ప్రతిఒక్కరూ ప్రశాంతంగా, స్వేచ్ఛగా జీవించేలా కృషి చేస్తానని, ఎలాంటి సమస్య వచ్చినా టిడిపి కార్యాలయం అండగా ఉంటుందన్నారు. ప్రజలు ఎప్పుడైనా తనను కలవవచ్చని, మధ్యవర్తులు ఎవరూ ఉండరని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను రక్షిస్తానని, ఏ పేదవాడికి అన్యాయం జరిగిన సహించనన్నారు. తనను కలవడానికి వచ్చే ప్రజలు శాలువాలు, పూల మాలలు, బొకేలు తీసుకురావద్దని, కుటుంబ సభ్యునిగా భావిస్తే చాలని తెలిపారు. ప్రజలందరం కలిసి కావలిని అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబు రావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి అలేఖ్య, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, టిడిపి నాయకులు తిరివీధి ప్రసాద్, తటవర్తి వాసు, బొంత శ్రీనివాస్ యాదవ్, శాంతికుమార్, షేక్ షాన్వాజ్, దేవరకొండ శ్రీను, ఆళ్ల శ్రీను, వల్లేరి వెంకటకిరణ్ కుమార్, సురేష్, జవంగుల మల్లికార్జున రావు, వేణు, టిడిపి బిజెపి జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి



మంత్రి 'ఆనం'కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-మర్రిపాడు

దేవదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి నెల్లూరుకు విచ్చేసిన సందర్భంగా తిక్కవరం గ్రామ టిడిపి యువనాయకులు మాడుపూరు చంద్రబాబునాయుడు నెల్లూరులోని ఆయన స్వగృహంలో మంత్రిని కలిశారు. అనంతరం ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



ప్రభాకర నాయుడుకు అభినందనలు తెలుపుతున్న దృశ్యం

ప్రభాకర్‌నాయుడుకు అభినందనలు

ప్రజాశక్తి-కావలి

కావలి డివిజన్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రోవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డివిజన్ గ్రామీణవైద్యులు, ప్రజావైద్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడును, ఆత్మీయంగా కలుసుకొని, 15వ తేదీ జరిగిన డాక్టర్ జన్మదిన వేడుకలకు, తాము రాలేని కారణంగా ఆదివారం దుశ్శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. పుట్టినరోజు శుభాకాంక్షలు, శుభాభినందనలు తెలియజేశారు. డాక్టర్ తమ గ్రామీణ వైద్యులకు ఎంతోకాలం నుండి అన్ని విధాల సహాయ సహకారాలు, వైద్యసూచనలు, సలహాలు ఇస్తూ ప్రేమాభిమానాలు అందిస్తున్నారన్నారు. కావలి డివిజన్ అధ్యక్షులు పి.రమణయ్య, గౌరవ అధ్యక్షులు, ఖాదర్‌బాషా, ఉపాధ్యక్షులు వంటేరు మస్తానయ్య, ఎం.దయాకర్ రావు, డి.విజయ కుమార్, వైవీ.చలపతిరావు, ఆర్.వెంకయ్య, తదితరులున్నారు.

రైల్వే అభివృద్ధి కోసం పోరాటం



ప్రజాశక్తి బిట్రగుంట

బిట్రగుంట రైల్వే అభివృద్ధి కోసం అలుపు ఎరుగని పోరాటాన్ని చేస్తామని బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు షేక్ నూరుద్దీన్ పేర్కొన్నారు. ఆదివారం బోగోలు సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ ఆనంద్ సాగర్, మానవ హక్కుల కమిటీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు దాసరి సునీల్, జై భీమ్ అంబేద్కర్ సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షులు రవిచంద్ర రైల్వే విశ్రాంత కార్మికులు ఆరోగ్యరాజ్, భాగ్యరాజ్, వ్యాపార సంఘ నాయకులు మైకేల్, జహీర్, బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కుందుర్తి శ్రీనివాసులు, తదితరులు పాల్గొని బిట్రగుంట రైల్వే పరంగా అభివృద్ధి చేసేందుకు శతవిధాల కృషి చేసి, ప్రజలను చైతన్యం చేసి, బిట్రగుంట రైల్వే ప్రగతి సాధిస్తామని అందుకు నెల్లూరు జిల్లా సంబంధించిన అధికార పార్టీ ఎంపిలు మంత్రులు ఎంఎల్ఎలు అందరిపై ఒత్తిడి తీసుకొచ్చి బిట్రగుంట రైల్వే ప్రగతిని సాధిస్తామని తీర్మానించారు. కార్యక్రమంలో బాంబే వేణు, రాజన్, ఓం శ్రీ, బోగోలు, విశ్వనాథరావుపేట వ్యాపారస్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

దేవదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి రావడంతో మండలంలోని బోటికెర్లపాడు గ్రామంలో ఆదివారం పాశం నాగేంద్రబాబు, కొమ్మి వెంగయ్య ఆధ్వర్యంలో పెన్షన్‌దారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో కూటమి అత్యధిక మెజార్టీ సాధించి సిఎంగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. ఈ ఎన్నికలలో ఇచ్చిన హామీమేరకు వృద్ధాప్య పెన్షన్ రూ.3వేల నుండి రూ.4వేలు పెంచడంతో రాష్ట్రంలోని పెన్షన్‌దారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామస్తులు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీని సిఎం చంద్రబాబునాయుడు నెరవేర్చడంతో పాలాభిషేకం చేస్తున్నట్లు వారు వివరించారు. గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

ట్రాఫిక్ సమస్యను పరిష్కరించండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పురపాలక పరిధిలోని రోజురోజుకు పెరుగుతున్న వాహనాల వల్ల ట్రాఫిక్ సమస్య అధికమై వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రోడ్లు వెడల్పు చేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని పట్టణ ప్రజల తరపున సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్‌రాజు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కోరారు. ఆ మేరకు మంత్రికి వినతిపత్రం అందజేయనున్నట్లు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆత్మకూరు పట్టణంలో నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని పెరుగుతున్న వాహనాలకు అనుగుణంగా రోడ్లు వెడల్పు చేయకపోవుటతో నిత్యం ట్రాఫిక్ సమస్యతో వాహనచోదకులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గతప్రభుత్వ హయాంలో అనేక పర్యాయాలు ట్రాఫిక్ సమస్యపై అప్పటి ఎంఎల్ఎ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని తెలిపారు. అందువల్ల యేళ్ల తరబడి వాహన చోదకులు ట్రాఫిక్ రద్దీ వల్ల నరకం చూస్తున్నారని కష్ట నష్టాలు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం ఎంఎల్ఎగా గెలుపొంది మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆనం రామనారాయణరెడ్డి ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించి రోడ్లు వెడల్పుకు శ్రీకారం చుట్టాలని ప్రజలు ఇబ్బందుల్లేకుండా చూడాలని కోరారు.

ఆత్మకూరు పట్టణములోని సోమశిల రోడ్డు నుండి ఆర్‌టిసి బస్టాండ్ వరకు ఆర్అండ్‌బి రోడ్డు ఇరుకుగా ఆ ప్రాంతంలో ప్రజల ప్రయాణం ప్రాణాంతకమైందన్నారు. ప్రజాసమస్యను పరిష్కరించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.



మాట్లాడుతున్న కొప్పోలు డేవిడ్‌రాజు



మొక్కలు నాటాలి : జెవివి

ప్రజాశక్తి-కోవూరు : పర్యావరణ దినోత్సవంలో భాగంగా ఆదివారం జన విజ్ఞాన వేదిక కోవూరు మండల శాఖ వారు గుమ్మళ్లదిబ్బ గ్రామంలో మొక్కలను నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కొత్త కాలనీలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కౌన్సిలర్ బుజ్జయ్య మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల పర్యావరణాన్ని కాపాడవచ్చని తెలిపారు. కార్యక్ర మంలో భాస్కర్, ఎస్‌కె జిలాని, పుల్లయ్య, ఎస్‌కె రహంతుల్లా, శ్రీశైల, వెంకయ్య, జయప్రకాశ్, సుబ్బా రావు, నరేంద్ర, చలపతి, వెంకటేశ్వరరాజు, సురేంద్ర, శ్రీనివాసులు, మంజుల, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో 'కాకర్ల' కుటుంబం

ప్రజాశక్తి-ఉదయగిరి

ఎంఎల్ఎ కాకర్ల సురేష్ కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకొని వారి మొక్కులను తీర్చుకొని స్వామివారి ఆశీర్వాదాలు అందుకొన్నారు. ఆదివారం తిరుమల తిరుపతిలో వెలసియున్న కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారిని ఉమ్మడి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని స్వామివారి సేవలో నిమగ్నమై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి వెంకటేశ్వర స్వామి కృపకు పాత్రుల య్యారు. శ్రీవారిని దర్శించుకున్న వారిలో ఎంఎల్ఎ కాకర్ల సురేష్ తల్లిదండ్రులు కాకర్ల సుబ్బానాయుడు కాకర్ల మస్తానమ్మ దంపతులు కాకర్ల సురేష్ సతీమణి కాకర్ల ప్రవీణ, కుమార్తె కాకర్ల ధాత్రి, తమ్ముడు కాకర్ల సునీల్ సతీమణి కాకర్ల సురేఖ, కుమార్తె అస్మిత, కుమారుడు ఉన్నారు.



4వ వార్డులో సంబరాలు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మ కూరు మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ నేతాజీ నగర్‌లో ఇటీవల ఆత్మకూరు ఎంఎల్‌ఎగా ఆనం రామనారాయణ రెడ్డి గెలుపొందిన సందర్భంగా రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రిగా చంద్రబాబునాయుడు కేబినెట్‌లో మంత్రి పదవి దక్కడం ఎంతో సంతోషకరమైన విషయంగా ఆదివారం నేతాజీ నగర్ నివాసులు ఏటూరు వెంకటేశ్వర్లు తంగళ్లపల్లి కల్యాణ గుత్తి నరసయ్య వేటూరి శ్రీకాంత్ షేక్ ఆరీఫ్ జి.శ్రీను కేక్ కట్ చేసి బాణసంచా పేల్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 20వ వార్డు కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి విచ్చేశారు. కార్యక్రమంలో పులిగొర్ల వెంకటసుబ్బయ్య, షేక్ కాజా పీరా, షేక్ షరీఫ్, బాలకృష్ణ గౌడ్, షేక్ నాయబ్, ఒంటేరు మల్లికార్జున్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

In the Court of the I Addl. Senior Civil Judge : Nellore

I.P.No. 24 / 2024

1. Kandimalla Srinivasulu
2. Kandimalla Sateesh
3. Maddhipatla Suresh
4. Maddhipatla Daranija
5. Dama Dhamareswar
6. Vaddineni Venkateswarlu
7. Chithirala Venkata Narendra Kumar

- Petitioners

Vs

1. **Yamala Seenaiah,** S/o **Bujjaiah,** residing at Saraswathi Nagar, Yarragunta Village, Venkatachalam Mandalm, SPSR Nellore District.
2. **Yamala Ganesh,** S/o **Seenaiah,** residing at Saraswathi Nagar, Yarragunta Village, Venkatachalam Mandalam, SPSR Nellore District. Being minor, rep.by his guardian and mother i.e., Yamala Lakshmi.
3. **Vempuluru Srihari,** S/o **Mohan,** resident of B.C. Colony, Thatiparthipalem Village, Venkatachalam Mandalam, SPSR Nellore District.

- Respondents

జనరల్ నోటీసు

పై నెంబరున పిటిషనర్లు 1వ రెస్పాండెంట్‌ను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని మరియు 1వ రెస్పాండెంట్ 2వ రెంస్పాండెంట్ పేరిటికి వ్రాసి యిచ్చిన రిజిష్టర్డు శెటిల్‌మెంటు పత్రములు **తేది:05-10-2023 డాక్యుమెంట్ నెం.6898/2023** మరియు **6899/2023** (గూడూరు సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసు) మరియు 1వ రెస్పాండెంట్ 3వ రెస్పాండెంట్ పేరిటికి వ్రాసియిచ్చిన రిజిష్టర్డు విక్రయ పత్రములు **తేది17-10-2023 డాక్యుమెంట్ నెం.7268/2023** మరియు **7257/2023** (గూడూరు సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసు)ర్లును రద్దు పరచమని కోరుతూ పై తెలిపిన కోర్టులో క్రెడిటార్ **ఐ.పి.నెం.24/2024** ను దాఖలు చేసియున్నందున, సదరు ఐ.పి.పై ఎవ్వరికైనను ఆక్షేపణలు ఉన్నయెడల **తే28-06-2024ది** న ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినదిగా ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

Sk. Abdul Samath, B.Com., B.L.,
పిటిషనర్లు తరపు అడ్వకేట్, నెల్లూరు.

ఆర్‌టిసి ఆదాయానికి గండి ..!

- వైసిపి నేతలు, అధికారుల నిర్వాహకం
- సంస్థకు నెలకు రూ.1, 88,890 నష్టం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ఆర్‌టిసి బస్టాండ్‌లోని కొవ్వూరు రోడ్డు వైపు ఉన్న ఖాళీ స్థలాలను లీజుకు ఇవ్వడానికి ప్రభుత్వం టెండర్ పిలిచింది. ఆ మేరకు పట్టణానికి చెందిన టిడిపి నేత పిడికిటి వెంకటేశ్వర్లు టెండర్ ప్రక్రియలో పాల్గొన్నారు. ఆర్‌టిసి చెప్పిన దానికంటే అదనపు మొత్తానికి టెండర్ దాఖలు చేశారు. నిబంధనల మేరకు అధిక మొత్తానికి టెండర్ దాఖలు చేసిన వ్యక్తి పిడికిటి వెంకటేశ్వర్లు కావడంతో 2023 జనవరి 25న అగ్రిమెంట్ కార్యక్రమం పూర్తయింది. ఆర్‌టిసి 15 ఏళ్లపాటు పాటు స్థలం లీజుకు ఇవ్వడానికి చూపిన రెండు స్థలాల్లో ఆక్రమణలున్నాయి. వాటిని ఖాళీ చేసి స్థలాన్ని అప్పగించాల్సి ఉంది. అది జరగలేదు. అక్రమణలు తొలగించి తనకు స్థలం అప్పగించమని ఆర్‌టిసి అధికారులను అడిగితే ఆ పని చేయలేదు. స్థలాన్ని వైసిపికి చెందిన ఓ మాజీ కౌన్సిలర్ బంధువు ఆక్రమించి బంకులు పెట్టి వ్యాపారం చేస్తున్నాడు. నిన్న మొన్నటి వరకు అధికారంలో వైసిపి ఉండటంతో ఆక్రమణలు తొలగించే సాహసం ఆర్టీసి అధికారులు లేదు. దీనికి తోడు స్థలం ఎదురుగా మున్సిపాలిటీ హోర్డింగులు పెట్టి అద్దెలు వసూలు చేసుకుంటుంది. లీజుకు తీసుకున్న వ్యకి అక్రమణలు తొలగించి తనకు స్థలం అప్పగించమని పదేపదే కోరడంతో మున్సిపాలిటీకి కందుకూరు ఆర్‌టిసి డిఎం ఓ లెటర్ రాసిఆ ఆ కాపీని లీజు దారుడు కి ఇచ్చి చేతులు దులుపుకున్నాడు. దీనికి తోడు కందుకూకు చెందిన వైసిపి ఎంఎల్‌సి ఆర్‌టిసి స్థలాన్ని టిడిపికి చెందిన వ్యక్తికి ఎలా లీజుకిస్తారు. అని.. దానిని రద్దు చేయాలని కోరుతూ ఆర్‌టిసి ఉన్నతాధికారులకి లెటర్ పంపాడు. దీనిపై విచారణ జరిపి లీజు రద్దు చేయడం కుదరదని నివేదిక ఇచ్చారు. లీజుకు పిలిచిన రెండు స్థలాల్లో ఒక స్థలానికి ప్రభుత్వం నిర్ణయించిన ధర 15 వేల 742 కాగా టెండర్ రూ.72890 వేశారు. మరో స్థలానికి రూ.27,880 ధరగా నిర్ణయించారు. రూ 1,1600 టెండర్లు వేశారు. టెండర్ పాడిన మొత్తంతో పాటు జిఎస్‌టి కూడా అదనంగా చెల్లించే విధంగా అగ్రిమెంట్ కుదిరింది. లీజు స్థలంలో నిర్మాణాలు చేయడానికి మున్సిపాలిటీ నుంచి ప్లాను అప్రూవల్ లీజు దారుడు తీసుకున్నాడు. రాజకీయ వ్యక్తులకు భయపడి స్థలం అప్పగించక పోవడం వల్ల ఆర్‌టిసి నెలకి రావాల్సిన రూ 1,88,890 ఆదాయం కోల్పోయింది. లీజు దారుడు పెట్టుబడి లక్షల్లో పెట్టినా ఉపయోగ పడకుండా పోయాయి. గత్యంతరం లేక తనకు లీజుకిచ్చిన స్థలంలోని ఆక్రమణలు తొలగించి అప్పగించాలని లాయర్ ద్వారా నోటీసులు ఆర్‌టిసీ ఎండి, డిఎంలకు పంపించారు. ఏళ్ల తరబడి స్థలం అప్పగించకపోయినప్పటికి తమకు అద్దె డబ్బులు కట్టాలంటూ ఆర్టీసీ అధికారులు లీజు దారుడైన వెంకటేశ్వర్లకి నోటీసులు పంపించడం విశేషం .వైసిపి నాయకులు హుకుం, ఆర్‌టిసి అధికారులు చేతకాని తనానికి ఒకటిన్నర సంవత్సరంకి పైగా లీజుకిచ్చిన స్థలం ఎలాంటి నిర్మాణాలకు నోచుకోక నిరుపయోగంగా పడి ఉంది. లీజుకిచ్చిన స్థలాన్ని ఇప్పటికీ ఆర్టీసీ వారి బస్సులు పెట్టుకుని వాడుకుంటున్నారు.



స్థలాన్ని ఆక్రమించి బంకులు పెట్టిన దృశ్యం



నేటికి లీజు స్థలంలో ఉన్న ఆర్‌టిసి బస్సులు



లీజు స్థలం ఎదురుగా మున్సిపాలిటీ హోర్డింగులు

కోడ్ ముగిసినా.. తొలగని ముసుగు..

ప్రజాశక్తి-ఉదయగిరి

ట్యాంక్ బండ్ సమీపంలోని మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ముసుగు తీయకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆదివారం స్థానికులు ముసుగుతో దర్శనం ఇస్తున్న వైఎస్ఆర్ విగ్రహంపై ఆరోపిస్తున్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత పలు రాజకీయ ప్రముఖులు విగ్రహాలకు ముసుగులు వేశారు కానీ ఎన్నికలు జరిగాయి కౌంటింగ్ ముగిసిన గెలిచిన పార్టీ ప్రభుత్వాన్ని కూడా ఏర్పాటు చేసింది. కానీ ఉదయగిరిలో వైఎస్ఆర్ విగ్రహానికి ముసుగు ఇప్పటికీ తొలగ లేదు. ముసుగులు తొలగించాల్సిన అధికారులు మౌనం వహిస్తే.. తమకేం సంబంధం లేదంటూ వైసిపి నేతలు సైతం పట్టనట్లు ఉండిపోయారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్థానిక నాయకులు స్పందించాలని కొలువురు కోరుతున్నారు.



కోడ్ ముగిసినా వైఎస్ఆర్ విగ్రహానికి తొలగని ముసుగు

విజయోత్సవ ర్యాలీకి తరలిన జనసైనికులు



ప్రజాశక్తి-కావలి : జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో జనసేన తరపున నిలబడిన 21మంది ఎంఎల్ఎలు ఇద్దరు ఎంపిలు మొత్తం జనసేన తరపున నిలబడిన అందరూ గెలుపొంది, జనసేన 100శాతం సాధించిన విజయానికి గుర్తుగా ఆదివారం నెల్లూరులో జరుగుతున్న విజయోత్సవ ర్యాలీకి కావలి జనసైనికులు భారీగా తరలి వెళ్లారు. కావలి నుంచి రెండు కార్లు,ఒక బస్సు, 25 బైకులతో నెల్లూరు జిల్లా కార్యదర్శి సమ్మును వెంకట సుబ్బయ్య, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఆలా శ్రీనాథ్ ఆధ్వర్యంలో బయల్దేరి, కావలి నియోజకవర్గ జనసేన నాయకులు వీర మహిళలు, పవన్ కళ్యాణ్ అభిమానులు, 102మంది కావలి నుంచి అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.